


APTEL/2015/65279

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/19-21

సంపుటి : 6 సంచిక : 297 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 03-05-2020 ఆదివారం పేజీలు :4 వెల : రూ.3/-

## ఏపీలో మరో 62 కొత్త కేసులు

**(విన్యూస్, అమరావతి) :** ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ అంతకంతకూ పెరుగుతోంది. గడిచిన 24 గంటల్లో 5,942 మంది అనుమానితుల శాంపిల్స్ పరీక్షించగా.. 62 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయని వైద్య ఆరోగ్యశాఖ బులిటెన్‌లో తెలిపింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా కరోనా బాధితుల సంఖ్య 1525కు చేరింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు కరోనాతో 33 మంది మృతి చెందారు. గడిచిన 24 గంటల్లో ఎలాంటి మరణాలు సంభవించలేదని అధికారులు వెల్లడించారు. ఇవాళ నమోదైన కేసుల్లో అత్యధికంగా 25 కర్నూలు జిల్లాలో నమోదయ్యాయి. దీంతో కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకూ నమోదైన కేసుల సంఖ్య 436కు చేరింది. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది డిశ్చార్జి అయిన వారి సంఖ్య 441కి చేరింది. ప్రస్తుతం వివిధ కొవిడ్ ఆసుపత్రుల్లో 1051 మంది చికిత్స పొందుతున్నారు.

## ఏపీలో వలసకూలీల అనుమతికి మార్గదర్శకాలు

**(విన్యూస్, అమరావతి) :** లాక్‌డౌన్ కారణంగా ఇతర రాష్ట్రాల్లో , రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో చిక్కుకున్న వలస కార్మికులను తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్గదర్శకాల ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో చిక్కుకున్న వలస కార్మికులు 1902కి ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

గ్రీన్‌జోన్ నుంచి గ్రీన్ జోన్‌లకు మాత్రమే రాకపోకలకు అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. రిలీఫ్ క్యాంప్‌లో నుంచి స్వగ్రామాలకు వెళ్లాలని అనుకునే వారికి ర్యాండమ్‌గా పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. కొవిడ్ పరీక్షల్లో నెగిటివ్ వస్తే వారిని బస్సులో 50 శాతం మించకుండా తరలించాలని ఆదేశాలు ఇచ్చింది. స్వగ్రామాల్లో సైతం మరోసారి 14 రోజుల క్వారంటైన్, అనంతరం



మరో 14 రోజులు హోం ఐసోలేషన్‌లో ఉండాలని పేర్కొంది. ఎవరికైనా పాజిటివ్ వచ్చినట్లు గుర్తిస్తే ఆ గ్రూప్ మొత్తాన్ని అక్కడే ఉంచాల్సిందిగా సూచించారు.

ఇతర రాష్ట్రాల్లో చిక్కుకున్న వారి గురించి ఆ రాష్ట్రాల అధికారులతో సమన్వయం చేసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రతి జిల్లాలో ఒక బస్టాండ్, రైల్వే స్టేషన్ గుర్తించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాళ్లు ఆ జిల్లా యంత్రాంగం అనుమతి ఇచ్చిన రైల్వే స్టేషన్, బస్టాండ్‌కు చేరుకునేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వచ్చిన వారికి స్క్రీనింగ్ సహా పూల్ పద్ధతిలో కరోనా పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో రెడ్‌జోన్, కంటైన్‌మెట్ జోన్ నుంచి వచ్చే వారిని ప్రత్యేకంగా గుర్తించాలని సూచించారు. ఆ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని వెంటనే 14 రోజుల క్వారంటైన్‌కు పంపి పరీక్షల అనంతరం బయటకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

## ఏపీలో మద్యం ఉత్పత్తికి అనుమతి

**(విన్యూస్, అమరావతి) :** రాష్ట్రంలో మద్యం ఉత్పత్తికి అనుమతినిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వ అనుమతితో రేపటి నుంచి 20 డిస్టిలరీలు తెరుచుకోనున్నాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా మద్యం ఉత్పత్తికి అనుమతి ఇచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది. అయితే మద్యం తయారీ సంస్థలు వారి కంపెనీలను పూర్తిగా శానిటైజ్ చేయాలని.. ఉత్పత్తి సమయంలో



వారు అనుసరించాల్సిన మార్గదర్శకాలు జారీ చేసింది. మద్యం తయారీ సమయాల్లో కార్మికులు తప్పనిసరిగా భౌతికదూరం పాటించాలని సూచించింది. కంపెనీల్లో ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లు వేర్వేరుగా ఉండాలని తెలిపింది. మద్యం తయారీ కంపెనీల్లో గుట్కా, సిగరెట్ పూర్తిగా నిషేధించిన ప్రభుత్వం.. కార్మికులు లిఫ్టులు ఉపయోగించరాదని ఉత్తర్వులు జారీ చేసింది.

## కార్మికుల తొలగింపు సరైంది కాదు: పవన్

**(విన్యూస్, అమరావతి) :** తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పరిధిలోని 1400 మంది పొరుగుసేవల ఉద్యోగుల పొట్టకొట్టొద్దని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రభుత్వాన్ని కోరారు. తితిదేలో పొరుగుసేవల ఉద్యోగుల తొలగింపుపై పవన్ స్పందించారు. కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించడం సరైన నిర్ణయం




కాదన్నారు. దేశంలో ఎక్కడా ఏ ఒక్క కార్మికుడిని విధుల నుంచి తొలగించరాదని.. వారికి క్రమం తప్పకుండా వేతనాలు ఇవ్వాలని స్వయంగా ప్రధాని మోదీ ప్రకటించారని పవన్ గుర్తు చేశారు. ఇలాంటి విపత్కాలంలో కార్మికులను విధుల నుంచి తొలగించడం సహేతుకం కాదన్నారు. వారంతా గత 15 ఏళ్లుగా పనిచేస్తూ స్వల్ప జీతాలు తీసుకుంటున్నవారని పవణ్ పేర్కొన్నారు. కార్మికుల తొలగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తితిదే, ప్రభుత్వానికి పవన్ విజ్ఞప్తి చేశారు.

## లక్ష పడకలు సిద్ధం చేయాలి:జగన్

**(విన్యూస్, అమరావతి) :** కరోనా కేసుల తీవ్రత ఎక్కువగా ఉన్న క్లస్టర్లలో ప్రజల కదలికలను కట్టడి చేయాలని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కొవిడ్–19 నివారణ చర్యలు, లాక్‌డౌన్ పొడిగింపు, కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలపై మంత్రులు ఆళ్ల నాని, కన్నబాబు, సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో సీఎం క్యాంపు కార్యాలయంలో జగన్ సమీక్ష నిర్వహించారు. వివిధ రాష్ట్రాలు, విదేశాల్లో చిక్కుకున్న వారంతా తిరిగి రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధానంగా చర్చించారు.



ప్రతి గ్రామ సచివాలయాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని కనీసం 10 నుంచి 15 మందికి క్వారంటైన్ వసతి కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిస్థితుల్లో కనీసం లక్ష పడకలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీలు, మెప్మా, పంచాయతీరాజ్ విభాగాలు గ్రామాల్లో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కనీసం 500 ఆర్టీసీ బస్సులను నిత్యావసరాలు తీసుకెళ్లే మొబైల్ వాహనాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఇందులోనే వీలైనంత వరకు ఫ్రీజర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాలు, పెరుగు, గుడ్లు, పండ్లు వంటి నిత్యావసరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఒక వైద్యుడు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త, మందులు మొబైల్ యూనిట్‌లో అందుబాటులో ఉండాలని జగన్ ఆదేశించారు.

కేంద్ర హోంశాఖ సూచనల మేరకు రాష్ట్రంలో కంటైన్‌మెంట్ జోన్లు గుర్తించామన్నారు. కంటైన్‌మెంట్ జోన్లలో అనుసరించాల్సిన వ్యూహాలపై విధివిధానాలు, అనుమతులున్న దుకాణదారుల వద్ద పాటించాల్సిన విధివిధానాలను రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

మే 30 వరకు రైతు భరోసా కేంద్రాలు ప్రారభించాలన్నారు. మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో వ్యవసాయ సలహా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. వీటన్నింటిపై విధివిధానాలు ఖారురు చేయాలని అధికారును ఆదేశించారు.

## జన్‌ధన్ ఖాతాల్లో రెండో విడత నగదు జమ

### ఈ నెల 4 నుంచి ఉపసంహరణకు అవకాశం

**(న్యూఢిల్లీ) :** రెండో విడతగా మహిళల జన్‌ధన్ ఖాతాల్లో మే నెలకు సంబంధించి రూ.500 చొప్పున ఆర్థిక సాయం జమ చేసినట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నెల 4వ తేదీ నుంచి నగదు ఉపసంహరణకు అవకాశం కల్పించింది. 'అకౌంట్ నంబర్ల చివరి అంకె ఆధారంగా ఖాతాదారులకు నిర్ణీత రోజు నగదు తీసుకునేందుకు అవకాశం ఇస్తాం. తద్వారా బ్యాంకుల వద్ద రద్దీ తగ్గి.. భౌతిక దూరం పాటించేందుకు వీలు కలుగుతుంది. 11వ తేదీ అనంతరం ఏ రోజైనా తీసుకోవచ్చు' అని ఆర్థిక సేవల కార్యదర్శి దేబాశిష్ పాండా శనివారం తెలిపారు.



వీలైనంత వరకు ఏటీఎం కార్డులు, బ్యాంకు మిత్ర సేవలను వినియోగించుకోవాలని సూచించారు. లాక్‌డౌన్ నేపథ్యంలో పేద కుటుంబాలను ఆదుకునేందుకు మహిళల జన్‌ధన్ ఖాతాల్లో ఏప్రిల్ నుంచి మూడు నెలలపాటు రూ.500 చొప్పున జమ చేస్తామని కేంద్రం ఇదివరకు ప్రకటించిన విషయం తెలిసిందే. ఏప్రిల్‌లో 20.05 కోట్ల ఖాతాల్లో రూ.10,025 కోట్లు జమ చేసింది.

## మూడోవంతు జనాభా రెడ్‌జోన్ పరిధిలోనే..

**(దిల్లీ) :** దేశ వ్యాప్తంగా కొవిడ్–19 లాక్‌డౌన్‌ను మరో రెండువారాల పాటు పొడిగించినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ఏప్రిల్ 15న పేర్కొన్న జోన్ల వర్గీకరణతో పోలిస్తే, ప్రస్తుతం రెడ్ జోన్లు తగ్గాయి. అయితే గ్రీన్ జోన్లు తగ్గి, ఆరెంజ్ జోన్లు పెరగడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ గతనెల 15న 730 జిల్లాలను వర్గీకరించగా, ఈసారి 733 జిల్లాలను పరిగణనలోకి తీసుకొంది.



భారత్‌లో మూడోవంతు జనాభా రెడ్‌జోన్ పరిధిలో ఉన్న 130 జిల్లాల్లోనే ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. అంటే దేశంలో 400 మిలియన్ల ప్రజలు హాట్‌స్పాట్ ప్రాంతాల్లోనే నివాసం ఉంటున్నారు. వీరిలో సగం మందికి పైగా కేవలం నాలుగు రాష్ట్రాల్లోనే ఉన్నారని అధికారులు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, పశ్చిమ్ బెంగాల్.. ఈ నాలుగు రాష్ట్రాల్లోని హాట్‌స్పాట్‌లలో 21కోట్ల మంది ఉన్నారు.

– దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో హాట్‌స్పాట్లు వ్యాప్తించి ఉన్నాయి.

– దేశంలో అత్యధిక జనసాంద్రత గల 50 జిల్లాల్లో సగం రెడ్‌జోన్లలోనే ఉన్నాయి.


– దేశంలోని మొత్తం పట్టణాలలో మూడో వంతు.. గ్రామాల్లో ఐదో వంతు రెడ్‌జోన్ల పరిధిలోనే ఉన్నాయి.

– కొవిడ్ మహమ్మారి ఉద్ధృతి అధికంగా ఉండటంతో దేశంలోని అన్ని మెట్రో నగరాలూ రెడ్‌జోన్ పరిధిలోనే కొనసాగుతున్నాయి. దేశ రాజధాని దిల్లీ పూర్తిగా రెడ్‌జోన్ పరిధిలోకి వచ్చింది.

– రెడ్‌జోన్ జిల్లాల సంఖ్య అధికంగా ఉన్న రాష్ట్రాల్లో పశ్చిమ్ బెంగాల్ తొలిస్థానంలో ఉంది.

## సైనిక దళాల నిర్ణయం..కరోనా యోధులకు బలం!: అమిత్‌షా

**(న్యూఢిల్లీ) :** కొవిడ్–19 మహమ్మారిపై పోరులో నిమగ్నమైన వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, పోలీసులను అభినందించాలన్న భారత సైనిక దళాల నిర్ణయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వాగతించారు. ఇలాంటి చర్యల వల్ల వైరస్ మెడలు వంచేందుకు ఎనలేని కృషి చేస్తున్నవారి సంకల్పం మరింత బలపడుతుందని ఆకాంక్షించారు. మహమ్మారిపై యుద్ధంలో నిమగ్నమైన యోధులకు యావత్తు సమాజం ఐక్యతతో సంఘీభావం తెలపాల్సిన అవసరం ఉందన్నారు. "వైద్యులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, రక్షణ, మీడియా వారిని తమదైన శైలిలో అభినందించాలన్న సైనిక దళాల నిర్ణయం ప్రశంసనీయం. దీని వల్ల కరోనాపై పోరులో ముందున్న వారి విశ్వాసం, సంకల్పం మరింత బలపడుతుందని కచ్చితంగా చెప్పగలను. ఈ కీలక సమయంలో మన కోసం పోరాడుతున్న వారికి ఐక్యంగా సంఘీభావం చెప్పాల్సిన అవసరం ఉంది" అని ట్విటర్‌లో అమిత్ షా అభిప్రాయపడ్డారు.



కొవిడ్–19 మహమ్మారిపై పోరులో నిమగ్నమైనవారిని అభినందించనున్నట్లు త్రివిధ దళాధిపతి జనరల్ బిపిన్ రావత్ శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. వీరికి కృతజ్ఞతగా.. ఈ నెల 3న ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. వైమానిక దళ యుద్ధవిమానాలు శ్రీనగర్ నుంచి తిరువనంతపురం వరకూబీ డిబ్రూగఢ్ నుంచి కచ్ వరకూ విన్యాసాలు నిర్వహిస్తాయన్నారు. కరోనా రోగులకు చికిత్స చేస్తున్న ప్రముఖ ఆసుపత్రులపై నౌకాదళ హెలికాప్టర్లు పూల వర్షం కురిపిస్తాయని తెలిపారు. తీర ప్రాంతాల్లో యుద్ధనౌకలను విద్యుత్ దీపాలతో అలంకరించనున్నట్లు వివరించారు.

## హైకోర్టు నూతన న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

**(విన్యూస్, అమరావతి) :** రాష్ట్ర హైకోర్టు నూతన న్యాయమూర్తులుగా నియమితులైన బొప్పూడి కృష్ణమోహన్, కంచిరెడ్డి సురేష్ రెడ్డి, కన్నెగంటి లలితకుమారి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన




న్యాయమూర్తి జస్టిస్ జితేంద్రకుమార్ మహేశ్వరి ఇవాళ ఉదయం 11 గంటలకు వీరితో ప్రమాణం చేయించారు. కాగా ఈ ముగ్గురి నియామకంతో రాష్ట్ర హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 21కి చేరింది.

## భారత్‌లో 24 గంటల్లో 2,293 కేసులు

**(న్యూఢిల్లీ) :** భారత్‌లో కరోనా విజృంభణ కొనసాగుతూనే ఉంది. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2,293 కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించిది. ఒక్కరోజు వ్యవధిలో నమోదైన కేసుల్లో ఇప్పటి వరకు ఇదే అత్యధికం కావడం గమనార్హం. దీంతో దేశంలో కరోనా బారినపడ్డవారి సంఖ్య 37,336కు పెరిగింది. ఇక కొత్తగా 71 మందిని మహమ్మారి బలిగొనడంతో దేశంలో మృతుల సంఖ్య 1,218కి చేరింది. ఇప్పటి వరకు 9,951 మంది కోలుకొని ఇళ్లకు చేరుకున్నారు.

వైరస్ తీవ్రత అత్యధికంగా ఉన్న మహారాష్ట్రలో కేసుల సంఖ్య 11,506కు చేరింది. వీరిలో 485 మంది మృత్యువాతపడగా.. 1,879 మంది కోలుకున్నారు. ఇక తర్వాత గుజరాత్‌లో 4,721 కేసులు నమోదవ్వగా.. 236 మంది మృతిచెందారు. 735 మంది డిశ్చార్జి అయ్యారు.



కరోనా మహమ్మారిని కట్టడి చేసేందుకుగాను విధించిన లాక్‌డౌన్‌ను కేంద్ర ప్రభుత్వం మరో రెండు వారాలపాటు పొడిగించిన విషయం తెలిసిందే. ఇదివరకు విధించిన లాక్‌డౌన్ గడువు ఆదివారంతో ముగిసిపోనుండగా.. తాజా పొడిగింపు నేపథ్యంలో అది ఈ నెల 17 వరకు అమల్లో ఉండనుంది. అయితే– కరోనా తీవ్రత ఆధారంగా వర్గీకరించిన రెడ్, ఆరెంజ్, గ్రీన్ జోన్లలో పలు పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రం తాజాగా అనుమతులు ఇచ్చింది. గ్రీన్ జోన్లలోని జిల్లాల్లో అంతర్గతంగా బస్సులను నడిపించేందుకు పచ్చజెండా ఊపింది. ఏ జోన్‌లోనైనాసరే కంటెయిన్‌మెంట్ ప్రాంతాల పరిధిలో మాత్రం ఎలాంటి కార్యకలాపాలకూ అనుమతి ఉండదు. దేశంలోని 733 జిల్లాలను రెడ్, ఆరెంజ్, గ్రీన్ జోన్లుగా వర్గీకరిస్తూ కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ అంతకుముందు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## వైరస్ సహజసిద్ధంగానే వచ్చింది: డబ్ల్యూహెచ్ఓ

**(న్యూయార్క్) :** ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా మహమ్మారి సహజసిద్ధంగానే ఉద్భవించిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) పునరుద్ఘాటించింది. చైనాలోని వుహాన్ వైరాలజీ ల్యాబ్ నుంచే వైరస్ వచ్చిందన్న ట్రంప్ ఆరోపణలపై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. కరోనా వైరస్ ఎలాంటి జీవుల్లో ఆవాసం ఏర్పాటు చేసుకుంటుందో తెలుసుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపింది. తద్వారా భవిష్యత్తులో



వైరస్ వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది. వుహాన్‌లోని ఓ జంతు మార్కెట్ లేదా.. అక్కడే ఉన్న వైరాలజనీ ల్యాబ్ నుంచి ఇది వచ్చి ఉంటుందని భావిస్తున్నా ఇంకా ఇది శాస్త్రీయంగా నిర్ధారణ కాలేదు. కరోనా వైరస్ చైనాలోని వుహాన్‌లో ఉన్న ల్యాబ్ నుంచే ఆవిర్భవించిందని ట్రంప్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ మేరకు తమ వద్ద ఆధారాలున్నాయని.. త్వరలోనే అవి బయటికొస్తాయని శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

# లాక్‌డౌన్ అనంతరం వెంటాడనున్న సమస్యలు

'నేను కరోనా వల్ల చనిపోకపోయినా ఉపాధి లేక ఆకలితో చనిపోవలసి రావచ్చు' అని బిహార్‌కు చెందిన ఓ నిరుపేద వలస కూలీ ఇటీవల ఓ టెలివిజన్ చానల్‌లో అన్నారు. ఆయన మాటలు ప్రభుత్వానికి ఎదురవుతున్న ధర్మ సంకటానికి అద్దం పడుతున్నాయి. ఎవరు బతకాలి, ఎవరు మరణించాలి అనే అంశాన్ని ప్రభుత్వం తేల్చుకోవలసిన సమయం వచ్చేస్తోంది. మే 4వ తేదీన కేంద్రం లాక్‌డౌన్ ఎత్తివేస్తుందా లేదా అనేదాని మీద అంతా ఆధారపడి ఉంటుంది. వైరస్ బారి నుంచి కొన్ని ప్రాణాలను రక్షించి, లక్షలు, కోట్లమందిని నిరుద్యోగం, ఆకలి భూతాలకు ఎరవేయాలా అన్నది తేల్చుకోవాలి. బహుశా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు భద్రమనుకున్న ప్రాంతాలలో లాక్‌డౌన్‌ను సడలించి, ఆ ప్రాంతాలలో క్రమంగా ఆర్థిక కార్యకలాపాలను అనుమతించే అవకాశం ఉంది. లాక్‌డౌన్ ద్వారా మరణాలను తగ్గించగలిగినా, వ్యాక్సిన్ విస్తృతంగా అందుబాటులోకి వచ్చేవరకు కరోనా వైరస్ వ్యాపిస్తూనే ఉంటుంది. వ్యాక్సిన్ చేతికి అందడానికి కొన్ని నెలల నుంచి సంవత్సరం వరకు పట్టవచ్చు. ఈలోగా లాక్‌డౌన్‌ల పొడిగింపుల వల్ల 40 కోట్ల దినసరి కూలీలు దారుణంగా దెబ్బతింటున్నారు. వారిలో చాలామంది ఆకలితో మరణించే ప్రమాదం ఉంది. వరుసగా లాక్‌డౌన్‌లు విధిస్తూ పేదలకు సంక్షేమ చెల్లింపులు జరుపుతూ ఉంటే ప్రభుత్వ ఖజానాకు నష్టం తప్పదు. ముందే ఆర్థిక మందగతితో సతమతమవుతున్న కేంద్ర, రాష్ట్రాలకు భారీ సంక్షేమ బిల్లు మోయలేని భారమవుతోంది.

### మేలుచేసే నిర్ణయాలతోనే రక్షణ

భారతదేశం కొన్ని దశాబ్దాల నుంచి వేగవంతంగా ఆర్థికాభివృద్ధి నమోదు చేస్తున్న మధ్యాదాయ దేశంగా వార్తల్లో నిలుస్తోంది. అలాంటిది కాస్తా లాక్‌డౌన్ దెబ్బకు మళ్లీ పేద దేశంగా మారిపోయే ప్రమాదం ఉంది. రోగం కన్నా మందు ప్రమాదకరమంటే ఇదే. ఈ వాస్తవాన్ని గమనించబట్టి అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు, ఐరోపాలోని స్వీడన్ దేశం లాక్‌డౌన్‌కు దూరంగా ఉన్నాయి. 'వృద్ధులు నిండు జీవితం అనుభవించారు, యువజనులకు జీవితం ఇప్పుడిప్పుడే మొదలవుతుంది. వారి కోసం వృద్ధులు త్యాగం చేయాలి' అంటూ అమెరికాలోని టెక్సస్ రాష్ట్ర గవర్నర్ డ్యాన్ ప్యాట్రిక్ లాక్‌డౌన్‌కు ససేమిరా అన్నారు. ఆర్థిక కార్యకలాపాలను యథావిధిగా కొనసాగనిచ్చారు. భారతదేశం ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకోగలదా అంటే సందేహమే. పాలకుడు అత్యధికులకు మేలు చేసే నిర్ణయాలు, విధానాలనే చేపట్టాలని మహాభారతంలో విదురుడు సలహా ఇచ్చారు. ఒక గ్రామాన్ని రక్షించడం కోసం ఒక వ్యక్తిని త్యాగం చేయొచ్చు, ఒక దేశాన్ని రక్షించడానికి ఒక నగరాన్ని త్యాగం చేయొచ్చని విదురుడు పేర్కొన్నారు. ఆ లెక్కన కొవిడ్ వ్యాధి వల్ల కన్నా లాక్‌డౌన్ వల్ల ఎక్కువమంది చనిపోయేట్లుంటే, దాన్ని ఎత్తివేయడానికే విదురుడు ఓటు వేస్తారన్నమాట.

రాష్ట్ర ప్రభుత్వాలు మే 4 తరవాత మధ్యే మార్గాన్ని అనుసరించవచ్చు. కరోనా పరీక్షలు, వ్యాధి వ్యాప్తి రేటును పరిగణనలోకి తీసుకుని రెడ్ జోన్లు మినహా ఇతర ప్రాంతాల్లో క్రమంగా లాక్‌డౌన్ ఎత్తివేస్తూ ఆర్థిక కార్యకలాపాలను అనుమతించే అవకాశముంది. తద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక నష్టాన్నీ, నిరుద్యోగాన్ని బాగా తగ్గుస్థాయిలో పట్టి నిలపడానికి రాష్ట్రాలు ప్రాధాన్యమివ్వవచ్చు. కొందరు నిపుణులు మే నెల మధ్యకల్లా కొవిడ్ వ్యాధి మళ్లీ విజృంభించవచ్చని, అప్పుడు తిరిగి లాక్‌డౌన్ విధించే అవకాశం ఉందని అంటున్నారు. అలాంటి పరిస్థితే వస్తే- ఈసారి ప్రభుత్వం ప్రజలకు మరింత వ్యవధి ఇవ్వాలి. వలస కార్మికులు పొలోమంటూ సొంత ఊళ్లకు పోటెత్తకుండా, ఎక్కడివారికి అక్కడే ఆశ్రయం, ఆహారాలను అందించాలి. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయం అందించి సిబ్బంది జీతభత్యాలకు భరోసా కల్పించాలి.

### నైతికతే ఆలంబనగా!

రానున్న వారాల్లో భారతదేశం మరెన్నో ధర్మ సంకటాలను ఎదుర్కోవలసి రావచ్చు. ఉదాహరణకు ఏదైనా ఆస్పత్రిలో ఒకే ఒక ఐసీయూ పడక ఉందనుకుందాం. ఆస్పత్రికి 50 ఏళ్ల వయసు మీరిన కొవిడ్ రోగి, 20 ఏళ్ల యువ రోగీ వస్తే, ఆ పడకను ఎవరికి ఇవ్వాలనేది ఒక ధర్మ సంకటం. 50 ఏళ్ళ వ్యక్తికి ఎక్కువ నైపుణ్యాలు ఉంటాయి కాబట్టి సమాజానికి అతడి వల్ల ఎక్కువ ఉపయోగం ఉంటుందనీ, అందువల్ల అతనికే ఐసీయూ పడక ఇవ్వాలని వాదించేవారు ఉంటారు. కానీ, ఇది కూడా వివక్షణ పాటించడం కిందకే వస్తుంది. నన్నే కనుక తీర్పు చెప్పమంటే మొదట వచ్చిన వ్యక్తికే ఐసీయూ పడక ఇవ్వాలంటాను, లేదంటే లాటరీ వేసి తేల్చాలంటాను. కరోనా వైరస్ సోకిన వ్యక్తిని ఆరా తీయడంలో ప్రభుత్వానికి నిఘా యాప్‌లు, డేటా నెట్‌వర్క్‌లు తోడ్పడుతున్నాయి. కరోనా సంక్షోభం తొలగిన తరవాత ప్రభుత్వం ఈ వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయకుండా జాగ్రత్తపడటమెలా అన్నది మరో ధర్మ సందేహం. ప్రభుత్వం మే 4న తీసుకోబోయే నిర్ణయం ధర్మబద్ధంగా, నైతిక విలువలకు అనుగుణంగా ఉండాలి.

# 150 లీ బెల్లం ఊట ధ్వంసం



**(విన్యూస్, ఏ కొండూరు) :** నాటు సారాకు వినియోగించే 150 లీ బెల్లం ఊటను ఏ. కొండూరు పోలీసులు ధ్వంసం చేశారు. అందిన సమాచారం మేరకు ఏ కొండూరు ఎస్ఐ తన సిబ్బందితో రేపూడి గ్రామంలో దాడులు నిర్వహించగా, 150 లీ బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు.

# నిజాయితీకి నిలువుటద్దం..!




**(విన్యూస్, మచిలీపట్నం) :** లాక్ డౌన్ వేళ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ ఓ ఏసీ మెకానిక్ తన నిజాయితీని నిరూపించుకున్నాడు. జిల్లా కేంద్రం మచిలీపట్నం నవీన్ మిట్టల్ కాలనీకి చెందిన ఖాతాదారుడు నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచాడు. లక్ష్మీటాకీస్ సెంటర్ లోని ఎస్‌బిఐ ఏటిఎంకు డబ్బులు విత్ డ్రా చేసేందుకు వెళ్లగా అప్పటికే వేరొక ఖాతాదారుడు విత్ డ్రా చేసిన 10,000/- నగదు ఏటిఎం లోనే ఉండటాన్ని గుర్తించిన పులగం నాగాంజనేయులు పరాయి సొమ్ముకు ఏ మాత్రం ఆశ పడకుండా ఆ మొత్తాన్ని ఎస్‌బిఐ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సిహెచ్ లోకనాథంకు అప్పగించిన నాగాంజనేయులు నాగాంజనేయులును చీఫ్ మేనేజర్ లోకనాథం అభినందించారు.

# ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బందికి గ్లూకోట్ ప్లజ్‌లు అందజేత



**(విన్యూన్, మచిలీపట్నం) :** కోవిడ్ – 19 కరోనా వైరస్ నుంచి ప్రజలను తమ ప్రాణాలను పణంగా పెట్టి అహర్నిశలు కష్టపడుతు ప్రజలను కాపాడుతున్న ఫైర్ డిపార్ట్‌మెంట్ వారికి కృతజ్ఞతగా ఉష్ణోగ్రతను తట్టుకోవడానికి జె శ్రీనివాస్ రెడ్డి ఫైర్ ఆఫీసర్ వారి చేతుల మీదుగా మచిలీపట్నం కు చెందిన వేమూరి రమేష్ గారు,వేమూరి ఈశ్వర్ సుహాస్, విశ్వనాధపల్లి కృపా ఆనంద్ ,పకాల దుర్గాప్రసాద్ నాయుడు , న్యాయవాది చలపాటి రాజేష్ కుమార్ వారిచే గ్లూకోజ్ ప్లజ్ అందచేశారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి పూజలు



**(విన్యూన్, మచిలీపట్నం) :** ఆర్యవైశ్య సంఘీయుల ఆరాధ్య దైవం, ఆర్యవైశ్య కుల దైవం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా నూతనంగా ఏర్పడిన కలిదిండి టౌన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కలిదిండి టౌన్లో కళ్యాణి ఫంక్షన్ హాల్లో శ్రీ వాసవి మాతకి పూజ ఘనంగా జరిగింది. ఆర్యవైశ్య సంఘీయులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఆనంతరం కరోనా లాక్ డౌన్ సందర్భంగా ఇబ్బందులు పడుతున్న 16 పేద ఆర్యవైశ్య కుటుంబాలకు కలిదిండి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పలివెల ప్రకాశరావు, ఆర్థిక సహాయం చేసిన దాతల చేతుల మీదుగా 10 కేజీల బియ్యం, కిరాణా సరుకులు మరియు కూరగాయలను అందజేశారు. ఈ కార్యక్రమం లో పూజ కార్యక్రమం నిర్వహించిన కలిదిండి టౌన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పూర శ్రీధర్, ఉపాధ్యక్షులు నీలి సుమన్ (కలిదిండి 2ఎంపీటీసీ అభ్యర్థి),, ప్రధాన కార్యదర్శి గొంద్రాల వెంకట సుబ్బయ్య , కోశాధికారి అక్షింతల వెంకట సత్యనారాయణ, సహాయ కార్యదర్శి పరిశి పూర్ణచంద్రరావు, కార్యవర్గ సభ్యులు, టౌన్ వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన సభ్యులకు పేద ఆర్యవైశ్య కుటుంబాలకు సహాయం చేసిన దాత లకు సంఘం తరపున ధన్యవాదములు తెలిపారు.

# చిలకలపూడి క్వారంటైన్ నుండి తప్పించుకుపోయిన మహిళను పట్టుకుని తీరుతాం - సీఐ నారాయణ



**(విన్యూస్, మచిలీపట్నం) :** మచిలీపట్నంలో క్వారంటైన్ సెంటర్ నుండి తప్పించుకున్న కరోనా అనుమానితురాలు తప్పించుకుని పారిపోయిన మహిళకు కరోనా లక్షణాలు లేవన్న సీఐ తెలిపారు. ఆమె గుంటూరు జిల్లా తెనాలి నుండి నగరానికి రావటంతో స్థానిక ఎఎన్ఎమ్ సమాచారంతో గత నెల 28వ తేదీన క్వారంటైన్ చేశాం అన్నారు. మే 1వ తేదీన ఆమె క్వారంటైన్ నుండి తప్పించుకుని పోయింది అని, ఈ ఘటనపై క్వారంటైన్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న వారిపై విచారణ జరుపుతున్నామన్నారు. విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

తప్పించుకుపారిపోయిన మహిళకు కరోనా లక్షణాలు లేకపోవటం వల్ల ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన పని లేదు అన్నారు. త్వరలోనే ఆమెను పట్టుకుని మళ్లీ క్వారంటైన్ లో పెడతామ అని తెలిపారు. ఇప్పటికే స్థానిక పోలీసులతో పాటు తెనాలి పోలీసులకు కూడా సమాచారం ఇచ్చామన్నారు.

# నవకాంతి సంస్థ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ




**(విన్యూన్, మచిలీపట్నం) :** నవకాంతి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బేబి సెంటర్ హాస్పటల్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో నిర్వాసితులకు అల్పహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవకాంతి సంస్థ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు పోలీసులకు వైద్య పరీక్షలు

**(విన్యూస్, తిరువూరు) :** తిరువూరు సర్కిల్ పరిధిలో పనిచేసే సిబ్బందికి అమరావతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పోలీసు అధికారులకు, సిబ్బందికి, 55 సంవత్సరాలు పైబడిన సిబ్బందికి



గుండె, కాలేయ, రక్త పరీక్షలు నిర్వహించారు.

# గవర్నమెంట్ హాస్పిటల్‌లో నిర్మించిన నూతన విశ్రాంతి భవనం తెరిపించాలి



**(విన్యూస్, మచిలీపట్నం) :** గవర్నమెంట్ హాస్పిటల్‌లో నిర్మించిన నూతన విశ్రాంతి భవనం తెరిపించాలి అని బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షుడు శేకుబోయిన సుబ్రహ్మణ్యం కోరారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ , ఆర్ డి ఓ ని కలిసి విశ్రాంతి భవనం తక్షణమే అందుబాటులోకి తేవాలని వినతిపత్రం సమర్పించారు .వేరే ఊరి నుంచి హాస్పటల్ కు వచ్చి హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న వారి సహాయార్థం వచ్చే సహాయకులు షెల్టర్ లేక రోడ్డు వెంబడి డ్రైనేజ్ పక్కన దయనీయ స్థితిలో ఉంటున్నారు. గతంలో హాస్పటల్‌లో నూతనముగా నిర్మించి ఉన్న విశ్రాంతి భవనమును అందుబాటులోకి తేవాలని గతములో కలెక్టర్ కి మరియు సూపరింటెండెంట్ కి వినతి పత్రం ఇచ్చామని ఐన ఓపెన్ చేయలేదని వారు ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆర్ డి ఓ సానుకూలంగా స్పందించి త్వరతగతిన సమస్యను పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి రాంబాబు, మారగాని రేణు కుమార్, ధనికొండ చిన్ని, బోయిన రమేష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీ కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ



**(విన్యూస్, మచిలీపట్నం) :** లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో 36వ రోజు సేవ కార్యక్రమం శనివారం పదివేల రూపాయలు ఖరీదు చేసే నిత్యవసర వస్తువులను 50 పేద మైనారిటీ మైనారిటీ కుటుంబాలకు బుట్టాయ పేట మసీదు నిర్వాహకులు ద్వారా అందజేశారు. మచిలీపట్నం రెడ్ జోన్ పరిధిలో ఉండటంవల్ల బందరు ఆర్డీవో ఉత్తర్వులు మేరకు వ్యక్తిగత పంపిణీ కి అనుమతి లేనందున 18 వ డివిజన్ బుట్టయ్యపేట మసీదు అధ్యక్షులు హాసును గారికి మరియు వారి కార్యవర్గం కి అందజేయడం జరిగింది. ఈ రంజన్ పురస్కరించుకొని లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కు చెందిన సభ్యులు న్యాయవాది నేటి వితరణకి తనవంతుగా పదివేల రూపాయలు సహాయం అందజేశారు అని లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కార్యదర్శి లంకిశెట్టి సంతోష్ తెలిపారు. పేదవారికి సేవ కార్యక్రమం ద్వారా నిత్యావసర వస్తువులు, కూరగాయలు,ఆహార పంపిణీపై విధించిన నిషేధాన్ని పునఃపరిశీలించాలని బిసి సంఘ నాయకులు గడ్డం రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోవాడ నీరిక్షణరావు, న్యాయవాది తాతా గోపి,మాదిరెడ్డి బాబా , జి.నారాయణరావు ఈమని సతీష్ ,చింత శ్రీను మసీద్ పెద్దలు పాల్గొన్నారు

# సహాయ ఫౌండేషన్ పేదవాడి ఫౌండేషన్

**(విన్యూస్, మచిలీపట్నం) :** రైల్ల రాకపోకలు ఆగిపోవడంతో జీవనాధారం కష్టమైన బందరు రైల్వే కూలీలకు



సహాయ ఫౌండేషన్ చిరు సహాయం 7 కుటుంబాలకు ఒక్కొక్కరికి 10కేజిల బియ్యం నిత్యావసరాలు అందచేశారు. ఈ కార్యక్రమానికి సహాయ ఫౌండేషన్ కార్యదర్శి దైవపు రాధకృష్ణ,రెడ్డి సహకరించారు.

# దాచూరి రామిరెడ్డికి ఘనంగా నివాళులు



**(విన్యూన్, మచిలీపట్నం) :** అమరజీవి దాచూరి రామిరెడ్డి వర్ధంతి సందర్భంగా యు.టి.ఎఫ్. కృష్ణా జిల్లా కార్యాలయం, మచిలీపట్నంలో రాష్ట్ర నాయకులు కె. ఎ. ఉమా మహేశ్వర రావు, సీనియర్ నాయకులు ఎం.అర్జున రావు రామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు జె.లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శి సి. హెచ్.రాజా శ్రీధర్, మాజీ అధ్యక్షులు ఎస్.పార్వతీశం, జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్దుల్ వహీద్, మచిలీపట్నం టౌన్, రూరల్ పెడన శాఖల ప్రధాన కార్యదర్శులు కె. వేంకటేశ్వర రావు, జె. ప్రసాదరావు, టి.నాగేశ్వరరావు, కార్యకర్తలు కె.రంగనాథ్, జోసెఫ్ తదితరులు హాజరై రామిరెడ్డికి నివాళులర్పించారు.

# పేద బ్రాహ్మణ కుటుంబాలకు బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ

**(విన్యూస్, కోడూరు):** కోడూరు లోని శివరామకృష్ణ క్షేత్రంలో సిద్దినేని వెంకట భారత రావు, పూతబోయిన రామారావు ఆధ్వర్యంలో 28 మంది వేద బ్రాహ్మణ కుటుంబాల కు బియ్యం , పచారి సరుకులు, కూరగాయలు,



పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం కట్ట, పచారి సరుకులు కూరగాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిద్దినేని వెంకట భారత రావు, రేణుకా సువర్ణ భాగ్యలక్ష్మి, పూతబోయిన రామారావు, పూతబోయిన అయ్యప్ప స్వామి, సిద్దినేని వెంకట అమరేంద్ర, చి"వంశీ మణికంఠ, చి॥రమ్యా దేవి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు కూడ కరోనా నిర్ధారణ పరీక్షలు చేయండి

**(విన్యూస్, మాచర్ల) :** లాక్ డౌన్ సందర్భంగా పట్టణంలో విధులు నిర్వహిస్తున్న క్రింది స్థాయి సిబ్బంది ఆశా వర్కర్స్, వాలంటీర్లు, పారిశుద్ధ్య కార్మికులకు కూడ కరోనా నిర్ధారణ పరీక్షలు జరిపించాలని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ డాక్టరు యరమల రామచంద్రారెడ్డి కోరారు. విధి నిర్వహణలో ప్రమాదకర పరిస్థితులలో వారు పనిచేస్తున్నారని వారిని, వారి కుటుంభాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని అందరికి వెంటనే కరోనా నిర్ధారణ పరీక్షలు జరపవలసిందిగా కోరారు.

# పిడుగుపాటుకు మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి మంత్రి సురేష్ 4లక్షలు అందజేత.

**(విన్యూస్, మర్రిపాడు) :** యర్రగొండపాలెం నియోజకవర్గం లో పిడుగుపడి మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుంచి మంజూరైన ఎక్స్ గ్రేషియా ను విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అందజేశారు.

ఇటీవల త్రిపురాంతకం మండలం మిట్టపాలెం లో పిడుగుపాటుకు గురై గ్రామానికి చెందిన గాడిపర్తి లక్ష్మినారాయణ మృతి చెందటం జరిగింది. ప్రభుత్వం నుంచి మంజూరైన 4 లక్షల చెక్కును మృతుని భార్య భ్రమ



నారాయణమ్మ కు యర్రగొండపాలెం లోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి సురేష్ అందజేశారు.

ప్రకృతి విపత్తుల ద్వారా ఆ కుటుంబానికి నష్టం వాటిల్లినదని ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా నిలిచి ఎక్స్ గ్రేషియా అందజేసిందని, ఆపద సమయంలో అండగా ఈ ప్రభుత్వం నిలుస్తుందనటానికి ఇది నిదర్శనమని మంత్రి సురేష్ అన్నారు. ఈ కార్యక్రమం లో త్రిపురాంతకం, పుల్లలచెరువు తహసీల్దార్ లు ఎన్. జయపాల్, వి. కిరణ్ తదితరులు ఉన్నారు.

# పేదలకు నిత్యవసరాలు పంపిణి చేసిన లయన్స్ క్లబ్

**(విన్యూస్, మాచర్ల) :** పట్టణంలోని వలస కూలీలకు, నిరుపేదలకు లయన్స్ క్లబ్ ఆప్ మాచర్ల చెన్నకేశవ, ఎపిటిఎప్‌ల ఆద్వర్యంలో నిత్యవసరాలను శనివారం పంపిణి చేశారు. శనివారం ఉదయం మున్సిపల్ కమీషనర్ గిరికుమార్ చేతుల మీదగా పంపిణి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్బంగా కమీషనర్ గిరికుమార్ మాట్లాడుతూ కరోనా విపత్తు సమయంలో పేదలను, వలస కూలీలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావటం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ వారి సేవలను అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు చుండూరు వెంకటేశ్వర్లు, కుర్రి సాయిమార్కోండారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పోలా చినసత్యనారాయణ, పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గోన్నారు.


V స్మార్ట్ యాడ్స్

**Insurance**
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**మస్కిటో డోర్స్&విండోస్**
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**LOANS**
HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు నంబ్ర: 9848667347

**వి స్మార్ట్ యాడ్స్**
కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
----------
సంప్రదించండి 9848667347

**LOANS**
BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT: 9491624334

**LOANS**
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

**అమ్మబడును**
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం


# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెయింటర్స్ కు నిత్యావసర సరుకుల పంపిణీ



**(విన్యూస్, పెడన) :** ప్రపంచాన్ని గడగడలాడిన్తున్న మానవ మనుగడను పూర్తిగా దెబ్బతీసిన కరోనా వైరస్ వల్ల అసంఘటిత కార్మికులు పూర్తిగా నష్టపోయారని వారికి మా వంతు సహాయంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొల్లూరి సత్యనారాయణ( చిన్న) అన్నారు ఈ మేరకు స్థానిక వాసవి ప్రార్థన మందిరము నందు పట్టణంలో ఉన్న సుమారు 20 మంది కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించామన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైరస్ వల్ల రోజువారి కూలి పని చేసుకునే అనేక రంగాలలో ఉన్న కార్మికుల జీవనం అధ్వానంగా తయారైంది తెలిపారు తమ కుల దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి సందర్భంగా కొంత మంది కుటుంబాలకు ఈ విధంగా సహాయ పడటం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు తమ్మన వెంకట సుబ్బారావు గోకవరం వీర వెంకటేశ్వరరావు కొల్లూరి రాధాకృష్ణ గుప్తా జవాజి నాగు జల్లి సత్యనారాయణ వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార వర్గాలకు వెసులుబాటు కల్పించండి

**(విన్యూస్, మాచర్ల) :** మాచర్ల పట్టణంలో కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాక 30రోజులు దాటింది. గతంలో నమోదు అయిన పాజిటివ్ కేసులుకు చెందిన వ్యక్తులు చికిత్స అనంతరం నెగిటివ్ రిపోర్టులతో డిచార్జ్ కూడ అయినారు. అయినప్పటికి మాచర్ల పట్టణంను రెడ్‌జోన్‌లోనే ఉంచారు. దీంతో వ్యాపార వర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురి ఆవుతున్నాయి. చిరు వ్యాపారులు నానా అవస్థలు పడవలసి వస్తుంది. పట్టణంను రెడ్ జోన్ నుండి ఆరంజి జోన్‌కు మార్పు చేసి వ్యాపార వర్గాలకు కోంత వెసులుబాటు కల్పించాలని ది మాచర్ల ట్రేడర్స్ వేల్పేర్ అసోసియేషన్ సభ్యులు కోరుతున్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టరు శ్యామూల్ ఆనంద్‌కుమార్, మాచర్ల తహశీల్ధార్ చిన వెంకయ్యకు, మున్సిపల్ కమీషనర్ గిరికుమార్‌లకు వినతిపత్రం అందజేశారు. వ్యాపారస్థులు పడుతున్న ఇబ్బందులు గమనించి, రెడ్ జోన్‌ను ఆరంజ్ జోన్ మార్పు చేయు అంశంలో మాచర్లను మాచర్ల అర్బన్, మాచర్ల రూరల్‌గా పరిశీలన చేయవలసిందిగా కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు మేడం చినవెంకటేశ్వర్లు, తుమ్మేపల్లి సాంబశివరావు, పోలా చినసత్యనారాయణ, జి రామమూర్తి, కె నాగేశ్వరరావు, ఎస్ వెంకటరత్నం, తాళ్ళూరి రవిబాబు, మేడం నాగేశ్వరరావు, కె వినోద్‌కుమార్, వేముల రుద్రేశ్వరరావు, విడేల గోపాలక్రిష్ణామూర్తి, బి శ్రీనివాసురావు, వి సాంబశివరావు, బచ్చు రామమూర్తి, కె గాలేశ్వరరావు తదితరులున్నారు.

# పెన్షన్లు కోవిడ్ రక్షణ మాస్కులు పంపిణీ



**(విన్యూస్, పెడన రూరల్):** రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యం ఆంధ్రప్రదేశ్ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి కోవిడ్-19 లాక్ డౌన్ పొడిగింపు కారణంగా పెన్షన్ లు మాస్కులు ప్రతి ఒక్కరికి చేరే విధంగా పంపిణీ చేయాలని ఆదేశం కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం శాసనసభ్యులు జోగి రమేష్ ఆదేశాల మేరకు పెడన మండలం కాకర్లమూడి పంచాయతీలో శనివారం పెన్షన్లు కోవిడ్ రక్షణ మాస్కులు పంపిణీ చేశారు. మచిలీపట్నం పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి పంచాయతీ గ్రామ అధ్యక్షులు తుమ్మా శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటరీ లు వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు పంపిణీ చేశారు. తుమ్మా శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకర్లమూడి పంచాయతీలో ప్రతి కుటుంబంలో ఉన్న సభ్యులందరికీ మాస్కూల్ అందే విధముగా చూడాలని గ్రామ సచివాలయం సిబ్బందికి వాలంటీర్లకు తెలిపారు.

# 300 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

**(విన్యూస్, డోకిపర్రు) :** డోకిపర్రు గ్రామం లో దళిత జాయంట్ ఏక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెయ్యల వెంకటేశ్వరావు(ఎర్రబుజ్జి)నాగమ్మ హైదరాబాద్ నివాసులు డోకిపర్రు వాసులు ప్రొచ్చహంతో స్పాంసర్ . పెయ్యల మనోజ్,గ్రామం లోని 3 Sc కలనిలో 300 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ




చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అదితిగా తాసిల్దారు ఆంజనేయులు పాల్గొనరు వారితో పాటు దళిత జాయంట్ ఏక్షన్ కమిటీ అధ్యక్షుడు జక్కుల ఆనంద బాబు,పిల్లి సుందర్ పాల్ బేతపుడి రవి,ఉచ్చుల గణెష్,కమ్మకట్టి రమేష్,గడిదేసి నాగేశ్వరరావు,గాడేల్లి సునిల్,మరియు గ్రామ కార్యదర్శి, VRO లు,పెద్దలు పాల్గొన్నారు...గ్రామస్థులు స్పాంసర్ పెయ్యల మనోజ్ కి వారి తండ్రి పెయ్యల వెంకటేశ్వరావు,నాగమ్మ,మనోజ్ కుమార్,నవీన్ కు హృదయ పూర్వకంగా ధన్యవాదములు చెప్పరు...

# ఘనంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి

**(వి న్యూస్, మచిలీపట్నం):** కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో జరిగాయి. అమ్మవారికి ఉదయం. అభిషేకములు. ,కుంకుమార్చన తదుపరి హెూమం. , పూర్ణాహుతి. జరిగినది. ఈ కార్యక్రమంలో. మామిడి మురళి . మోటమర్రి. వెంకట బాబా ప్రసాద్, తాడేపల్లి మెహర్ బాబా,. సామ లక్ష్మీకాంతం , . మరియు భక్తులు పాల్గొన్నారు.


# ఘనంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి

**(వి న్యూస్, మచిలీపట్నం):** కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో జరిగాయి. అమ్మవారికి ఉదయం. అభిషేకములు. ,కుంకుమార్చన తదుపరి హెూమం. , పూర్ణాహుతి. జరిగినది. ఈ కార్యక్రమంలో. మామిడి మురళి . మోటమర్రి. వెంకట బాబా ప్రసాద్, తాడేపల్లి మెహర్ బాబా,. సామ లక్ష్మీకాంతం , . మరియు భక్తులు పాల్గొన్నారు

# లాక్ డౌన్ సమయంలో వ్యాపారుల ఇక్కట్లు

**(విన్యూస్, మాచర్ల) :** మాచర్ల పట్టణంలో కరోనా వైరస్ పాజిటివ్ కేసులు నమోదు అయిన దగ్గర నుండి పలు ఆంక్షలతో వ్యాపారులకు ఇక్కట్లు ప్రారంబమైనాయి. అత్యవసరమైన సరుకులు, మందులు, పాలకు సడలింపు ఉన్నప్పటికి, మిగాతా వాటిపై అంక్షలు కోనసాగుతున్నాయి. నిత్యవసర వస్తువులు, కూరగాయలకు మాత్రము ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు అమ్ముకునేందుకు అవకాశం ఇచ్చారు. మాచర్ల పట్టణం చుట్టు ప్రక్కల గ్రామాలకు వ్యాపార కేంద్రం కావటంతో అవసరమైన నిత్యవసర సరుకులు కోసం గ్రామాల నుండి పట్టణంకు సరుకులు కోనుగోలుకు ప్రజలు వస్తుంటారు. మాచర్ల పట్టణానికి నిత్యవసర వస్తువులు నర్సరావుపేట, గుంటూరు నుండి రావాల్సి ఉండటంతో, వీరు అక్కడి నుండి సరుకులు తెప్పించుకుని వెసులు బాటు ఉన్న సమయంలో వాటిని సర్దుకుని, పల్లెటూరు నుండి వచ్చేవారికి, పట్టణం నుండి సరుకులకు వచ్చే వారికి కేవలం 3 గంటల పాటు విక్రయాలు జరపటం ఎంతో ఇబ్బందిగా మారింది. అడిగిన సరుకులు తూకం వేసి, పోట్లాలు కట్టి ఇవ్వాలంటే సమయం, ప్రయాసతో కూడిన పనే. సరుకులు సర్దుకుని కోద్దో,గోప్ప వ్యాపారం చేసే సరికి సమయం పూర్తి ఆవుతుంది. కూరగాయల మార్కెట్ వారి బాధలు మరోక రకంగా ఉన్నాయి. వారిని మార్కెట్ నుండి దూరంగా తరలించి కాలేజి గ్రౌండ్ ఆవరణలో ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి వేర్వురు ప్రాంతాల నుండి వచ్చిన సరుకులను దించుకోని, వాటిని ఇక్కడ నుండి వ్యాపారం చేసే ప్రదేశంకు తరలించటం, మిగిలి పోయిన సరుకులను తీసుకోని వచ్చి షాపులలో భద్ర పర్చుకోవటం, వ్యయ ప్రయాసలతో కూడిన పనిగా ఉంది. చాల మంది చిన్న వ్యాపారులు సరుకు మిగిలిపోయి, మరసటి రోజు అమ్ముకునేందుకు పనికి రాక తీవ్ర నష్టాలకు గురి ఆవుతున్నారు. ప్రస్తుతం కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య లేనందున అధికారులు పరిశీలన చేసి వ్యాపార వర్గాలకు కోంత వెసులుబాటు కల్పించాలని వ్యాపార సంఘాలు కోరుతున్నాయి.

# ఘనంగా శ్రీవాసవీ మాత జన్మదిన వేడుకలు

**(విన్యూస్, మాచర్ల) :** స్థానిక శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీవాసవీ మాత జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకాలు చేసి, కరోనా వైరస్ నశించాలని, ప్రపంచ ఆరోగ్యత బాగుండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 250 భోజనాలు పంపిణీ




**(విన్యూస్, పెడన రూరల్) :** మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెయింట్ విన్సెంట్ పల్లోటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం వారు అందించిన 250 బోజనాలను పెడన పరిసర ప్రాంతాల్లో పంపిణీ చేశారు. కరోనా వైరస్ నియంత్రిచడానికి లాక్ డౌన్ ప్రకటించినప్పటి నుండి ఏ ఆసరా లేని యాచకులకు,వృద్దులకు,కూలీలకు ప్రతి రోజు మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 450 భోజనాలు పంపిణీ చేస్తున్నాం అలాగే ఎవరైతే ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటారో వారిని గుర్తించి బియ్యం,నిత్యావసర సరుకులు,కూరగాయలు కిట్ గా అందించడం జరుగుతుంది.ఈ రోజు పెడన కి చెందిన సెయింట్ విన్సెంట్ పల్లోటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం వారు అందించిన 250 భోజన పొట్లాలను పెడన,తోటమూల, బ్రహ్మపురం,పెడన పాలెం,బోరపతిపాలెం పరిసర ప్రాంతాల్లో పంచడం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ ఫాథర్ జోజిరెడ్డి,ప్రిన్సిపాల్ రాజీవ్,అడ్మినిస్ట్రేటర్ యాకోబు,ఫౌండేషన్ ప్రెసిడెంట్ మామిళ్ల ఈశ్వర్ కుమార్,కార్యదర్శి మోతుకూరి వెంకటేష్,మోదుగుమూడి వ్యాదవ్యాస్,అహ్మద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు తహాశిల్దారుగా వనజాక్షి



**(విన్యూస్, గూడూరు) :** కృష్ణాజిల్లా గూడూరు తహాసిల్దార్‌గా వనజాక్షి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇటివల జిల్లా కలెక్టర్ తహీసీల్దార్‌లు బదలీ చేసిన సంగతీ తెలిసిందే. ఆ బదలీ ప్రక్రియలో గూడూరు పోస్టింగ్‌కి రాగా శనివారం విధులు చేపట్టారు.

# దేవులపల్లి అమర్ ప్రతిష్టను దెబ్బతీసే పనులు సరికాదు..

**(విన్యూస్, నెల్లూరు) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ మీడియా సలహాదారు, ఇండియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఉన్న ప్రముఖ పాత్రికేయులు దేవులపల్లి అమర్ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు ఆయనపై తప్పుడు ఫిర్యాదులు చేయడం సముచితం కాదని దేవులపల్లి పై అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నామని దళిత గిరిజన రచయితల, సాహిత్య వేదిక జాతీయ కార్యవర్గ సభ్యులు కాలమిస్ట్ డాక్టర్'ఎస్ .బాబురావు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి దేవులపల్లి ఎంతో కృషి చేశారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ గా రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి దేవులపల్లి అమర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు 2014- 19 మధ్య కాలంలో సాక్షి దినపత్రిక ఎడిటోరియల్ పేజీలో డేట్ లైన్ హైదరాబాద్ పేరుతో దేవులపల్లి అమర్ ఎన్నో విమర్శనాత్మక, విశ్లేషణాత్మక, పరిశీలనాత్మక కథనాలు వ్రాసి ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం అవినీతి అక్రమాలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య పరిచారు అని రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రావడంలో దేవులపల్లి కృషి ఎంతో ఉందని ఆయన వివరించారు. అమర్ సమర్ధత ను గుర్తించి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయనను రాష్ట్ర జాతీయ మీడియా సలహాదారుగా నియమించారు అని ఈ పదవిలో ఉన్నంత మాత్రాన ఐజేయూ లో సభ్యులుగా ఉండకూడదా అని ఆయన ప్రశ్నించారు .సమర్ధతకు ,నిర్భతికి నిలువెత్తు దర్పణం ఐన జనపాత్రికేయుడు దేవులపల్లి పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని డాక్టర్" ఎస్. బాబు రావు విజ్ఞప్తి చేశారు.

# కరోనా సమయంలో పుట్టినరోజు

## ... ఆ సందర్బంగా రక్తదానం చేసిన కుటుంబ సభ్యులు



**(విన్యూస్, పులివెందుల) :** స్థానిక రక్తనిధిలో కోవిడ్ 19 విపత్తు కారణం గా రక్తం రక్తం యెుక్క ఆవశ్యకతను తెలుసుకున్నారు ... కానీ ప్రభుత్వ ఆదేశాల మేరకు రక్తదాన శిబిరాలు నిర్వహించకుండా, ఫేస్ బుక్ ద్వారా స్వచ్చంద రక్తదాతలు గుంపులు గా కాకుండా ఎవరికి వారు, వేరు వేరుగా రక్తనిధి వచ్చి స్వచ్చందంగా రక్తదాతలు రక్తదానం చేసేందుకు ముందుకు రావచ్చు అని... స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు పిలుపు ఇవ్వగా... 2వ రోజు స్పందించి... హరికృష్ణ, పద్మజ ల కుమారుడు మాస్టర్ పునీత్ గోకుల్ 6 వ పుట్టినరోజు సందర్బంగా కుటుంబ సభ్యులు స్పందించి... విడి విడి గా... సామాజిక దూరం పాటిస్తూ, శానిటైజర్ తో చేతులు శుభ్రం చేసుకుని 5 మంది రక్తదానం చేయడం పట్ల రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్. చక్రపాణి మాట్లాడుతూ... సందర్బం ఏదైనా ఇలాంటి కోవిడ్ 19 విపత్తు లో... కుటుంబ సభ్యులు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందించతగ్గ విషయం అన్నారు.

ఈ కార్యక్రమం లో రక్తనిధి సిబ్బంది అన్నమ్మ, హనుమకుమార్, నాగేష్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్లు, ప్రసాధం పంపిణీ



**(విన్యూస్, పిడుగురాళ్ల) :** పిడుగురాళ్ల పట్టణంలో ఆర్య వైశ్య మహా సభ (WAM) ఆంధ్రప్రదేశ్ విభాగం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘ సేవకుడు జూలకంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జూలకంటి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతోవరుసగా 33 వ రోజు సేవ లో భాగంగా ఈరోజు పిడుగురాళ్ల బస్ డిపో దగ్గర లో గల శ్రీసాయి వృద్ధాశ్రమం లో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వృద్ధులు అమ్మ వారి ప్రార్ధన చేసి పూజలు చేసినారు. అనంతరం వృద్దులకు ప్రసాదాలు, మామిడి పండ్లు, చెక్కెరకేళి పండ్ల తోపాటు వారికి మాస్కులు పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా సంఘసేవకుడు జూలకంటి శ్రీనివాస రావు మాట్లాడుతూ..మాస్కులు లేకుండా మెయిన్ రోడ్ లో తిరుగుతున్న 400 మంది ప్రజలకు మాస్కులు పంపిణీచేయటం జరిగింది.

ప్రజలు మాస్కులు ధరించి బయటకు రావాలి అని YS జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాలతో శ్రీ కాసు మహేష్ రెడ్డి గారి సుచనలతో వారికి మాస్కులు పంపిణిచేయటం జరిగింది.గత 32 రోజులుగా ప్రజలకు మాస్కులు, గ్లోవేజస్, శాని టైజర్స్, డేటల్ సోప్స్, శానిటేషన్ కిట్స్,లిక్విడ్ సోప్ హాండ్ వాష్ బాటిల్స్, బీ పీ టి బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, గోవులు కు తవుడు వగైరా లు పేదలు కు ప్రతి రోజు మా ట్రస్ట్ ద్వారా, స్వంత నిధులు తో పంపిణి చేయడం జరుగుతుందిఅన్నారు.

# రంగన్న గూడెం లో నిరుపేదలకు పుసులూరి ఆపన్నహస్తం



**(విన్యూస్, హనుమాన్‌జంక్షన్) :** కరోనా లాక్ డౌన్ నేపథ్యంలో పోలీసుల సూచనల ప్రకారం సామాజిక దూరం పాటిస్తూ బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామంలో శనివారం ఉదయం సామాజికవేత్త మాజీ సైనికుడు పూసులూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గ్రామ వాలంటీర్ల ద్వారా 500 కుటుంబాలకు కోడి గుడ్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ లాక్ డౌన్ ప్రకటించిన గత నలభై రెండు రోజుల్లో రంగన్న గూడెం, సింగన్నగూడెం గ్రామాల్లో నిరుపేదలకు మాజీ సైనికుడు పుసులురి లక్ష్మీనారాయణ నిత్యవసర వస్తువులు, కూరగాయలు, కోడిగుడ్లు పంపిణీ చేయడం అభినందనీయమని, బాపులపాడు మండలంలో కరోనా లాక్ డౌన్ ను పకడ్బందీగా అమలు చేస్తూ గ్రీన్ జోన్ గా ఉండటానికి విశేషం గా కృషిచేసిన పోలీస్, రెవెన్యూ, పారిశుద్ధ్య కార్మికులు, పత్రికా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మే 17 వరకు గ్రామాల్లో ప్రజలు స్వీయ నియంత్రణ సామాజిక దూరం పాటిస్తూ కరోనా మహమ్మారిని తరిమికొట్టాలని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీసీఎస్ అధ్యక్షుడు మొవ్వ శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు, కనికిళ్లి యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# పాల చిన్నా మృతి కార్మిక లోకానికి తీరని లోటు

**(విన్యూస్, విజయవాడ) :** పాల చిన్న మృతి చెప్పుల కార్మిక లోకాని తీరని లోటని ఫుట్ వేర్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ వర్కర్స్ యునియన్ అధ్యక్షులు నలుకుర్తి మిషక్ తెలిపారు.పాల చిన్న భౌతిక కాయానికి దర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఫుట్ వేర్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో పాల చిన్న పాల్గొన్నారని తెలిపారు.పాలచిన్నా భౌతిక కాయన్ని సందర్శించిన వారిలో ఫుట్ వేర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పల్లె కంటి నాగేశ్వరరావు, సభ్యులు కత్తీ దేవిడ్, కత్తి దేవిడ్,ప్రభుదాసు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కరోన సహాయ నిధికి 50 వేల రూపాయలు విరాళం కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గారికి అందజేసిన వెన్నపూస రామ్ లక్ష్మణ్ రెడ్డి వారి తండ్రి రామ మోహన్ రెడ్డి



**(విన్యూస్, పులివెందుల) :** పులివెందులలో ఉండే 1వ వార్డ్ పెద్ద రంగాపురం గ్రామానికి చెందిన పులివెందుల నియోజకవర్గ వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు వెన్నపూస రామ్ లక్ష్మణ్ రెడ్డి వారి తండ్రి వైఎస్సార్సీపీ నాయకులు వెన్నపూస రామ మోహన్ రెడ్డి కరోనా సహాయ నిధికి 50 వేల రూపాయల నగదును కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గారికి అందజేశారు. నియోజకవర్గ పరిధిలో లాక్ డౌన్ కారణంగా పూట గడవని నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల సహాయార్థం ఈ మొత్తాన్నీ వెచ్చించి ఆదుకోవాలని కోరారు కరోనా విపత్కర పరిస్థితుల్లో పులివెందులలోని పార్టీ నాయకులు యువకులు అందరూ వెన్నపూస రామ్ లక్ష్మణ్ రెడ్డి వారి తండ్రి వెన్నపూస రామ మోహన్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకుని నిరుపేదలకు తమ వంతు చేయూతనందించి బాసటగా నిలవాలని %మా% అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు.

పులివెందుల కరోనా సహాయ నిధికి విరాళం అందించిన వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షుడు వెన్నపూస రామ్ లక్ష్మణ్ రెడ్డి వారి తండ్రి వైఎస్సార్సీపీ నాయకులు వెన్నపూస రామ మోహన్ రెడ్డి ని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి ,మార్కెట్ యార్డ్ చెర్మెన్ గొట్టురు చిన్నప్ప ,వైఎస్సార్సీపీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి రసూల్ ప్రముఖులు, అభినందించారు.

# జర్నలిస్టులు నిస్వార్ధ సేవకులు- తమ్మిశెట్టి

**(విన్యూస్, విజయవాడ) :** జర్నలిస్టులు ప్రజలకోసం నిరంతరం శ్రమించే నిస్వార్థ సేవకులని ఆంధ్రప్రదేశ్ బాక్వార్డ్ క్లాస్ ఫెడరేషన్ ఛైర్మన్, రాష్ట్ర అధ్యక్షుడు తమ్మిశెట్టి చక్రవర్తి అన్నారు.శనివారం మారుతీనగర్ ఆంధ్రప్రదేశ్ బాక్వార్డ్ క్లాస్ ఫెడరేషన్ కార్యాలయం నందు అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టులకు 11రకాల నిత్యావసర సరుకులను అందజేశారు . ఈ సందర్భంగా తమ్మిశెట్టి మాట్లాడుతూ జీతభత్యాలతో సంబంధం లేకుండా జర్నలిస్టులు కరోన మహమ్మారి విస్తరిస్తున్న , లాక్ డౌన్ అమలులో ఉన్నా కూడా పోలీసు , పారిశుద్ధ్య సిబ్బందితో పాటు ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా విధులను నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తూ అటు ప్రభుత్వాన్ని , ఇటు ప్రజలను అప్రమత్తం చేస్తూ సేవలందిస్తున్నారని తెలిపారు. వారికి కుటుంభ పోషణ నిమిత్తం తమ వంతు బాధ్యతగా జర్నలిస్టులకు నిత్యావసర సరుకులను అందజేసామన్నారు.విలేకరులకు తమ ఫెడరేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి ప్రభుత్వం నుండి 5000రూపాయలతో పాటు నిత్యావసర సరుకులు అందిచాలని, వారికి భీమా సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# లాక్ డౌన్ చెక్ పోస్ట్ వద్ద పనిచేస్తున్న ఉద్యోగులకు స్నాక్స్ అందించిన మహాలక్ష్మి జ్యువెలర్స్అండ్ ఫ్రెండ్స్

**(విన్యూస్, పిడుగురాళ్ల) :** పిడుగురాళ్ళ పట్టణం లోని రైల్వే స్టేషన్ రోడ్డు నందు మన రక్షణ కోసం మన ప్రాణ రక్షణ కోసం అధికారులు ప్రభుత్వ సిబ్బంది పోలీసులు మండుటెండను సైతం లెక్క చేయకుండా ఎంతో కృషి చేస్తున్నారని పిడుగురాళ్ల పట్టణానికి చెందిన కొల్లిపర సాంబశివరావు, మహాలక్ష్మి జ్యువెలర్స్ తాటికొండ బసవనరసింహారావు,



కొత్త హరినాథ్, ఆర్ఎంపీ డాక్టర్ కె.పి వెంకయ్య, రామయ్య,శేషి రెడ్డి, తదితరులు అంతా కలిసి ఈరోజు పిడుగురాళ్ల ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచికొండమోడు వరకు రహదారిలో డ్యూటీ ఉన్న ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క అధికారులకు సిబ్బందికి ఆర్టీసీ సిబ్బంది పోలీసులకు వైద్య సిబ్బందికి స్నాక్స్ అందజేశారు.

# పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**(విన్యూస్, పొన్నూరు) :** పొన్నూరు పురపాలక సంఘం పరిధిలోని చింతలపూడి ఎస్.టి కాలనిలో లాక్డౌన్ నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్న పేదలకు శనివారం నిత్యావసర సరుకులు కూరగాయలు పంపిణీ చేశారు. ఏ పి ఎస్ టి యు సహకారం తో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో




మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, తహశీల్దార్ డి.పద్మనాభుడు స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు డాక్టర్ ఎన్. రూత్ రాణి,డాక్టర్ ఎన్. రవీంద్ర నాద్ ఠాగూర్,తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు కాయ గూరలు పంపిణీ

**(విన్యూస్, పొన్నూరు) :** స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణ ప్రగడ కోటయ్య వివర్సు కాలనీలో శనివారం కూరగాయల పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ రైతు విభాగం నాయకులు బొద్దు లూరి రంగారావు నాయకత్వాన కరోనా సమయంలో వివార్సు కాలనీ కార్మికులకు కూరగాయలు పంపిణీ చేశారు.ఈ



కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నన్నపనేని అంకినీడు చౌదరి ,గెరా సంజీవ్,ప్రగడ బాలాజీ,ఇనగంటి సుబ్బారావు,మాదుగుల శివయ్య,పొందుగుల చైతన్య,ఆరే వెంకట్రావు కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు బొద్దులూరి రంగారావును ఘనంగా అభినందించారు.

# కరోనా కు కళ్లెం వేద్దాం... మూతికి మాస్క్, చేతులకు శానిటైజర్

**(విన్యూస్, పులివెందుల) :** కోవిడ్ 19 విపత్తు లో లాక్ డౌన్ లో ఉన్న పల్లె ప్రజలు... నిత్యావసర సరుకులు, మందుల నిమిత్తం మాస్క్ లు ధరించకుండా పట్టణానికి వస్తున్న ప్రజలకు పోలీసులు, స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో కరోనా వైరస్ కనిపించని జీవి... దానికి పట్టణం – పల్లె, ధనిక – పేద తేడా లేదు అని ప్రతిఒక్కరు



మాస్క్ ధరించడం తప్పనిసరి అని ప్రజలకు అవగాహన కల్పించి మాస్క్ లు ధరించకుండా వచ్చే వారికి మాస్క్ లు కట్టి... మీరంతా కరోనా కట్టడికి సహకరించాలని... పరస్పర సహకారం తోనే కరోనా రహిత పులివెందుల సాధ్యం అని చెప్పి పంపడం జరిగింది.

ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ రవికుమార్, ఆర్ టి సి సిబ్బంది, వాలంటీర్ చాందు బాషా, సేవా సమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇక కరోనా వైరస్ సచ్చుడే-మాస్క్ తయారు చేసిన ఇంటర్ విద్యార్థిని



**(విన్యూస్, పిడుగురాళ్ల) :** కరోనా వైరస్ ను హతమార్చే మాస్కును తయారు చేసింది 17ఏళ్ల ఇంటర్ విద్యార్థిని. ఈ మాస్క్ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్) ను విశేషంగా ఆకట్టుకుంది. దీంతో ఈ తరహా మాస్క్‌లను ఉత్పత్తికి సమ్మతిని కోరుతూ ఎన్ఐఎఫ్ కు చెందిన డాక్టర్ వివేక్ కుమార్ దిగంతికాకు ఉత్తరం రాశారు. ప్రాణాంతక కరోనా వైరస్ నుంచి ప్రజల్ని కాపాడాలంటే నూతన ఆవిష్కరణలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే కేంద్ర ప్రభుత్వం సైతం కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారికి సపోర్ట్ చేస్తోంది. ఇండియా టైమ్స్ కథనం ప్రకారం..వెస్ట్ బెంగాల్ బర్ధమాన్ జిల్లాకు చెందిన దిగంతికా బోస్ ఇంటర్ చదువుతోంది. సైన్స్ అండ్ టెక్నాలజీ అంటే ఇష్టం. కరోనా వైరస్ తో ప్రధాని మోడీ లాక్ డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన ఇన్నోవేషన్ తో ఏదో ఒకటి చేయాలనే తపనతో ఉండే దిగంతికా బోస్ కరోనా వైరస్ ను అరికట్టేందుకు తన వంతు కృషి చేయాలని అనుకుంది. అనుకున్నదే తడువుగా కేవలం ఏడు రోజుల్లో ఓ మాస్క్ ను తయారు చేసింది. ఆ మాస్క్ ను ధరించిన వారు కరోనా నుంచి సురక్షితంగా ఉండటమే కాదు, దాన్ని హతమార్చేలా డిజైన్ చేసింది. డిజైన్ చేసిన తరువాత మాస్కును ప్రజల్లోకి తీసుకొని వెళ్లేందుకు సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ బోస్ అనుమతి తీసుకుంది.ఎలా మొదలైంది.నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ నిర్వహించిన ఛాలెంజ్ కోవిడ్ –19 పోటీలో 17 ఏళ్ల దిగంతికా బోస్ ఆమె తయారు చేసిన మాస్క్ ను సమర్పించింది. అనేక ఆవిష్కరణలను షార్ట్ లిస్ట్ చేసిన తరువాత ఫైనల్ లిస్ట్ లో ప్రజల్ని కరోనా వైరస్ నుంచి కాపాడేందుకు దిగంతికా తయారు చేసిన మాస్క్ కు మద్దతు పలికారు.

**మాస్క్ ఎలా పనిచేస్తుంది**

మాస్క్ కు రెండు పొరలున్నాయి. ఈ మాస్క్ ధరించిన వ్యక్తి గాలి పీల్చినప్పుడు మొదటి పొరలోకి వెళ్లిన దుమ్ము, దూళితో పాటు వైరస్ యెక్క లిపిడ్ ప్రొట్రీన్ ను నాశనం చేస్తుంది. ఇక రెండో పొర స్వచ్ఛమైన గాలి లోపలికి వెళ్లేందుకు సాయపడుతుంది. సాధారణంగా మాస్క్‌లు వైరస్ సోకకుండా నియంత్రిస్తాయి. కానీ దిగంతికా డిజైన్ చేసిన మాస్క్ మాత్రం వైరస్ ను అడ్డుకోవడంతో పాటు దాన్ని చంపేస్తుంది కూడా. ఇందులో రెండు పొరలు ఉంటాయి. వీటిల్లో రెండు వాల్వ్, ఫిల్టర్లు ఉంటాయి. ఇది కొవిడ్ రోగి నుంచి వెలువడే ప్రతి వైరస్ ను గాలి పీల్చే సమయంలో చంపేస్తుంది. ఇది ప్రధానంగా కరోనా రోగులకు చికిత్స చేసే వైద్యులకు ఉపయోగపడుతుంది.

**దేశం కోసం మరిన్ని ప్రయోగాలు చేస్తా : దిగంతికా బోస్**

తాను తయారు చేసిన మాస్క్ కు కేంద్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ మద్దతు పలకడంపై సంతోషం వ్యక్తం చేశారు దిగంతికా బోస్. మాస్క్ ధరిస్తే కరోనా వైరస్ నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చని, కేంద్రం సపోర్ట్ మరిచిపోలేనని ఆమె చెప్పారు. దేశం కోసం మరిన్ని ప్రయోగాలు చేస్తానని 17 ఏళ్ల ఇంటర్ విద్యార్థిని దిగంతికా బోస్ స్పష్టం చేశారు.

# మర్రిపాడు మండల కార్యాలయం నందు పొగాకు రైతులు నిరసన కార్యక్రమం..



**(విన్యూస్, మర్రిపాడు) :** ప్రకృతి ప్రకోపానికి విలవిలలాడిన పొగాకు రైతులు కరోన కట్టడిలో పూర్తిగా నిరాశకు గురై క్యూరింగ్ చేసిన పొగకును ఎక్కువరోజులు నిల్వ ఉంచకోలేక తమ బాధను తెలియజేయాలని మండల కార్యాలయం ఎదురుగా పొగాకు రైతులు జిల్లా రైతు సంఘము అధ్యక్షులు మూలి వెంగయ్య తో కలిసి తమ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మూలి వెంగయ్య మాట్లాడుతూగిట్టుబాటు ధర కలిపించాలని, పొగాకు బోర్డు ఓపెన్ చేయించాలని పొగాకు రైతులు ప్లకార్డు లతో తహసీల్దార్ కార్యాలయం నందు నిరసన ప్రదర్శన చేసి తహసీల్దారు డి.వి.సుధాకర్ కు వినతి పత్రం సమర్పించారు.

# రంజాన్ కు సరుకుల పంపిణీ



**(విన్యూస్, పొన్నూరు) :** పవిత్ర రంజాన్ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రూత్ రాణీ, డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్ దంపతుల సహకారంతో ముస్లిం నిరుపేదలకు రోజువారీ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం నిత్యావసర సరుకుల బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి వడ్రాణం ప్రసాద్ రావు, షేక్ నాజర్, మొల్ల కరీం, గఫార్, అంబటి వెంకటేశ్వరరావు, షేక్ షర్మిల,ఇనయ తుల్లా, తదితర వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చే విధంగా భోజన క్యాంటీన్లు మరల ప్రారంభించాలి

**(విన్యూస్, మచిలీపట్నం) :** కరోనా లోక్ డౌన్ సమయంలో మానవత్వంతో పేద ప్రజలను ఆదుకునేందుకు గాను పలువురు దాతలు, స్వచ్ఛంధ సంస్థలు చేస్తున్న సేవ కార్యక్రమలు అభినందనీయం అని 9వ వార్డ్ మాజి కౌన్సెల్లోర్ కొట్టే వెంకటరావు, తెలుగుదేశం పార్టీ కృష్ణ జిల్లా కార్యదర్శి పి.వి.ఫణి కుమార్లు అన్నారు. శనివారం పట్టణం లోని 9వ డివిజన్లో బీహార్ నుంచి వచ్చి మగ్గం పని చేస్తు జీవనం సాగిస్తున్న 20మందికి కొట్టే వెంకటరావు, ఫణి కుమారులు గోధుమ పిండి, కోడి గుడ్డులు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ లాక్ డౌన్ సందర్భంగా పనులు లేక ఇబందులు పడుతున్న



పేదలకు మానవత్వంతో సాయం చేస్తున్న దాతల సేవలు స్ఫూర్తిదాయకం అని రాష్ట్ర ప్రభుత్వం కూడా మానవత్వంతో ఆలోచించి పేద ప్రజలను ఆదుకునే విధంగా 5000వేల రూపాయలు తక్షణ సాయం ఇప్పటికైనా వెంటనే అంధ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూసివేసిన ఎన్ టి ఆర్ క్యాంటీన్లను వెంటనే తెరచి పేద వాడి ఆకలిని తీర్చాలి అని ప్రభుత్వాని కోరారు. చంద్రన్న భీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలి అన్నారు. క్వారంటైన్లలో ఉన్న కరోనా అనుమానిత బాధితులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి అని అలాగే , రేషన్ పంపిణీలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలి అన్నారు. కరోనా వ్యాధితో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందజేయాలని కొట్టే వెంకటరావు, ఫణి కుమారులు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279